
**ఈ వారం కథ**



# ఊగిసలాట

**◆ బూర్గుల శ్రీనాధశర్మ ◆**

**మనసులోంచి ఒక కోరిక ఉద్భవిస్తే అది తీరేదాకా తొలిగిపోదు.**

అది తీరడానికి ఆ మనసు మనిషికి ఎన్నో దారులను వెదికిపెడుతుంది. మనిషిని ఉత్సాహ పరుస్తుంది. ధైర్యాన్ని నూరిపోస్తుంది.

ఇప్పుడు శ్రీ మహావిష్ణువు కూడా అలాంటి స్థితిలోనే ఉన్నాడు. అతడి మనసులో కోరికపుట్టి ఇరవైనాలుగు గంటలయింది. అయితే ఆ కోరిక మామూలు కోరికాదు. ఒకరోజులో రెండు రోజుల్లో తీరే కోరిక కూడా కాదు. ఎంతకాలం పడుతుందో అతడికే తెలియదు. నిజానికి అతడి పేరు శ్రీ మహావిష్ణువు కాదు. అతడు ఎప్పుడు వీలు చిక్కితే అప్పుడు పడుకునే ఉంటాడు. అది చూసి అతని స్నేహితులు అతడికా పేరు పెట్టారు. అదే పేరుతో ఇప్పుడు చలామణిలో ఉన్నాడు. మనం కూడా అతణ్ణి అదే పేరుతో పిలుద్దాం.

శ్రీ మహావిష్ణు ఉంటున్నది నాలుగువేల జనాభా వున్న ఒక ఊళ్ళో. రోజూ కాలేజీకి వెళ్ళి వస్తాడు. తాను ఉంటున్న ఇంటికి ఎదురిల్లు రమాకాంతరావుది. ఆయన మండలరెవెన్యూ ఆఫీసర్. తాను పనిచేస్తున్నది చాలా దూరం కావడంతో వారం వారం ఇంటికి వచ్చిపోతుంటాడు. ఆయనకి ఇద్దరు కూతుళ్ళు. పెద్దమ్మాయి పెళ్ళి అయి అత్తవారింటికి వెళ్ళిపోయింది. చిన్న అమ్మాయి వకుళ. పదహారేళ్ళుంటాయేమో! వయసుకు తగ్గ శరీరం. ఆ శరీరంలో వంపులు అద్భుతంగా ఉన్నాయి. ఎప్పుడూ చలాకీగా, చిరునవ్వుతో ఉంటుంది. పదవతరగతి పాసై, ఇంటివద్దే ఉంటూ పై చదువులు చదవాలని నిశ్చయించుకుంది. ఆమె నిశ్చయించుకుంది అంటే ... నిజంగా కాదు. అది రమాకాంతరావు నిర్ణయం. మొదట్లో మొరాయించినా తర్వాత ఊరుకుంది వకుళ. ఇంట్లో తల్లికి చేదోడు వాదోడుగా ఉంటూ చదువుకోవచ్చుననుకుంది. అలా అనుకున్నప్పటినుండే ఆమెలో కాస్త మార్పు వచ్చింది.

సూర్యుని వెలుగు తగిలి తామరలు విచ్చుకున్నట్లు వయసు గాలి తగిలి వకుళ శరీరం పువ్వులా విచ్చుకుంది. తన శరీరంలో జరుగుతున్న మార్పులు గ్రహించింది వకుళ. మనసులో కలిగే చిలిపి కోరికలు, శరీరంలో పుట్టే చిలిపి గిలిగింతలు, వకుళను అప్పుడప్పుడూ ఊహాలోకంలోకి తీసుకు వెళుతున్నాయి. అలాంటి సందర్భంలోనే వకుళకు

◆ ◆ ◆

**ఆ క్షణంలో ఆస్పర్శకి వేయి ఓల్టుల కరంటు ప్రవహించినట్లుగా ఫీలయ్యాడు.**

◆ ◆ ◆



ఈ వారం కథ



◆◆◆

## అంతకుముందు ఊహల్లో మెదిలిన రూపాలను కళ్ళముందు దర్శించాడు.

◆◆◆

శ్రీ మహావిష్ణుతో పరిచయం జరిగింది.

★★★★

'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' అని ఏ మహానుభావుడు అన్నాడోగాని శ్రీ మహావిష్ణు విషయంలో అది నిజమే అయి కూర్చుంది.

వకుళతో పరిచయం జరిగిన మరుక్షణం నుండి శ్రీ మహావిష్ణుకు జ్వరం పట్టుకుంది. జ్వరం అంటే శరీరంలో టెంపరేచర్ పెరగడంగానీ తిండి సహించకపోవడంగానీ కాదు. శరీరం మామూలుగానే ఉంది. భోజనం మామూలుగానే చేస్తాడు. కాని మనసు మాత్రం అదో రకమైన ట్రాన్స్‌లో ఉంటుంది. పుస్తకాలు చదవబుద్ధివేయదు. కాలేజీకి వెళ్ళినా మనసు ఇంటి చుట్టే తిరుగుతూ ఉంటుంది. అలా ఒక పక్షం రోజులు గడిచిన తర్వాత కొంత తెరిపి ఇచ్చింది. ఎటూ తోచక మేడ ఎక్కాడు. అక్కడ అతనికి ఊహించని సంఘటన ఎదురయింది.


ఎదురింటి వకుళ వాళ్ళ పెరట్లో టాపులేని బాత్రూంలో స్నానం చేస్తూ ఉంది. అలా చూస్తూ, నిలబడాలా లేక మేడదిగి వెళ్ళిపోవాలా? అన్న మీమాంసలోపడి కొట్టుకుంటున్న శ్రీ మహావిష్ణును చూసింది వకుళ. ఆ షాక్‌లోంచి తేరుకునే సరికి ఒక నిముషం పట్టింది వకుళకు. అప్పటికే శ్రీ మహావిష్ణు వకుళ శరీరంలో చూడవలసినదంతా చూసేసి మనసులో ముద్రవేసుకున్నాడు.

వకుళ తేరుకుని లంగా చుట్టుకొని ఇంట్లోకి తుర్రుమని పారిపోయింది. గదిలోకి వెళ్ళి శ్రీ మహావిష్ణు ఏమేం చూశాడో వాటిని నింపాదిగా చూసుకుంది. వేలివేళ్ళతో ఆ భాగాలను తాకినప్పుడు కల్గిన పులకింత ఒకకొత్త అనుభూతిని ఇచ్చింది. ఆ అనుభూతి కొంతకాలం ఉండిపోతే బాగుండునని అనుకొంది. అప్పుడు గుర్తొచ్చాడు శ్రీ మహావిష్ణు.

అతనితో ఏం చెయ్యాలి? అతనేం చేస్తాడు? చిలిపి ప్రశ్నలు మదిలో మెదిలి మెలికలు తిరిగిపోయింది వకుళ.

వకుళ ఎదురింట్లో ఉన్న శ్రీ మహావిష్ణు తాను చూసిన సంఘటనను మరింత డెవలప్‌చేసి కళ్ళ ముందు కనిపించని తెరమీద వేసుకొని చూస్తున్నా

## ఈ వారం కథ



# 'కొత్త' బాయ్‌ఫ్రెండ్

నీలం 'బాబీడియోల్' దూరం అయ్యాకా ఏడూస్తూ కూర్చోలేదు. జెవాడియాలో మరో కొత్త బాయ్‌ఫ్రెండ్‌ని పట్టిందట. అంతకు ముందుదాగా అతనిని తన బాయ్‌ఫ్రెండ్‌గా చెప్పుకు తిరిగిన 'కరిష్మాకపూర్' ఈ విషయం తెలిసాకా ఏమనుకుందో... తాను కూడా ఆ బాధ భరించలేక మరో బాయ్‌ఫ్రెండ్‌ని పట్టుకుంటుందేమో! బాలివుడ్‌లో బాయ్‌ఫ్రెండ్స్‌కి లోటేంటి!

డు. అంతకు ముందు ఊహల్లో మెదిలిన రూపాలను ఈనాడు కళ్ళ ముందు దర్శించాడు. అది ఒక నగ్న దృశ్యం. అలా చూడడం అనుకోని సంఘటనే అయినా అది అనుభవంలోకి వచ్చింది. అలా చూసినందుకు వకుళ ఏమనుకుందో? బహుశ తనను బాగా తిట్టుకొని ఉంటుంది. ఇక ఎలా మొహం చూపించాలి? గత పరిచయం ఒక కలలా తోచింది శ్రీ మహావిష్ణుకు. ఇలా ఆలోచించుకుంటూపోతున్న శ్రీ మహావిష్ణు ఊహలకు బయట తలుపు చప్పుడు ఫుల్‌స్టాప్ పెట్టింది.

"హల్లో!" అంటూ ఎదురుగా నిలబడ్డ వకుళను 'హా' అంటూ పడిపోయాడు శ్రీ మహావిష్ణు.

'అయ్యో' అంటూ వకుళ అతణ్ణి లేపి కూర్చోబెట్టింది. శ్రీ మహావిష్ణు కళ్ళు నులుముకుంటూ.

"ఇది కలా? నిజమా?" అన్నాడు.

"నిజమే!" వకుళ వంగి అతడి మొహంలోకి చూసింది.

"మీరు...మీరు..." అంటూ ఆగిపోయాడు శ్రీ మహావిష్ణు.

"నేను...నేనే...వకుళను!" కిలకిలా నవ్వింది వకుళ.

"మీరు నన్ను అసహ్యించుకోవడం లేదా? నా మీద కోపం లేదా?" అనుమానంగా అడిగాడు.

"ఎందుకు?" ఆశ్చర్యం ప్రకటించింది వకుళ.

"ఇంతక్రితం మిమ్మల్ని...స్నానం....చేస్తుండగా..."ఇక చెప్పలేకపోయాడు.

'ఓ! అదా! మీరు కావాలని చూడలేదు కదా!' అంది తేలికగా. శ్రీ మహావిష్ణు మరింత ఆశ్చర్యపోయాడు. అంతే ఆశ్చర్యంగా వకుళను తేరిపార చూశాడు. గంటక్రితం ఈమెనే నగ్నంగా చూశాడు. ఇప్పుడు దుస్తుల్లో ఉంది. అతడి కళ్ళు ఎక్స్‌రేలా పనిచేశాయి ఆ క్షణంలో. తన ముందు వకుళ నగ్నంగా కూర్చుని ఉన్నట్లుగా ఉంది. ఒక్కసారి తల విదిలించి మామూలు స్థితికి చేరుకున్నాడు.

"ఏమిటీ? అంతగా చూస్తున్నారు నన్ను?" అడిగింది వకుళ.

ఏమని చెబుతాడు శ్రీ మహావిష్ణు. ఏమీ లేదన్నట్లు తల ఊపాడు.

"మరయితే నాకో సహాయం చేస్తారా?"

"శ్రీ మహావిష్ణు కళ్ళు పెద్దవి చేసి, "ఏమిటి?" అన్నాడు. అతడి మనసులో రకరకాల ఊహలు మెదిలాయి ఒక్క క్షణంలో. వాటిని మదిలోనే అణచుకుంటూ వకుళవైపు చూశాడు.

"చేస్తానని అంటేనే చెబుతాను!" చిన్నగా అంది.

"తప్పకుండా చేస్తాను!" దృఢంగా చెప్పాడు శ్రీ మహావిష్ణు. అంతటి అందాలరాశి తన దగ్గరికి వచ్చి సహాయం కోసం అర్థిస్తే చేయకుండా ఊరుకునే మగవాడు ఎవడైనా ఉంటాడా? ఒకవేళ ఉంటే వాడు మగవాడు కాడనే అర్థం.

వకుళ తన కుడి చేయి ముందుకు చాచింది.

"మీ చేయివేసి చెప్పండి!" అంది.

శ్రీ మహావిష్ణు గుండె వేగంగా కొట్టుకుంది. తన కోరిక తీరబోతుందా? అనుకున్నాడు.

మెల్లగా తన చేతిని ఆమె చేతిలో ఉంచాడు. ఆ క్షణంలో ఆ స్పర్శకి అతడిలో వేయి ఓల్టుల కరంటు ప్రవహించినట్లుగా ఫీలయ్యాడు. వకుళ కూడా నెమ్మదిగా కళ్ళుమూసుకుని, తనచేతిలోని శ్రీ మహావిష్ణు చేతిని గట్టిగా నొక్కింది.

ఒకరి శరీరంలోంచి మరొకరి శరీరంలోకి విద్యుత్తు మత్తు నిరాఘాటంగా ప్రవహించింది. ఒక నిముషం తర్వాతగానీ శ్రీమహావిష్ణు తేరుకోలేదు.

"నీకు ఎలాంటి సహాయమైనా చేస్తానని వాగ్దానం చేస్తున్నాను!" ఆత్మవిశ్వాసంతో అన్నాడు శ్రీమహావిష్ణు.

"అమ్మయ్య" అంది వకుళ.

"ఏమిటా సహాయం?" నెమ్మదిగా అడిగాడు శ్రీమహావిష్ణు.

"నేను చెప్పిన పని నీవు చేయాలి?"

"ఏం పని అది?" శ్రీమహావిష్ణు జుట్టు పీక్కున్నాడు. ఆ పని ఏదో తెలియలేదు. మనసును చీల్చి చెండాడాడు. ఉహూ. లాభంలేదు.

వకుళ లేచి శ్రీమహావిష్ణును చటుక్కున పెదవుల మీద ముద్దుపెట్టుకొని "సాయంత్రం కలుస్తా!" అంటూ బయటికి పరుగెత్తింది.

ఆ చర్యతో శ్రీమహావిష్ణు పిచ్చిపట్టినవాడిలా నేలమీదపడి అటుఇటు దొర్లుతూ 'హే భగవాన్! ఇది కలనా? మాయనా? వకుళ నన్ను ముద్దుపెట్టుకొన్నది నిజమేనా?" అని అరుస్తూ గబుక్కున వెళ్ళి అద్దం ముందు నిలబడి తన పెదాలను వెదికాడు. వకుళ ఎక్కడ ముద్దుపెట్టుకుందోనని. ఎక్కడా గుర్తులు పడలేదు. 'అయ్యో! అయ్యో! ఎంత గొప్ప సంఘటన జరిగిపోయింది. వకుళ ముందు చెప్పి ఆ పని చేయకూడదా? గింజుకున్నాడు శ్రీ మహావిష్ణు.

సాయంత్రం కలుస్తా! అని అంది కదూ! అయ్యబాబోయ్! సాయంత్రం ఏం చేస్తుందో? హే భగవాన్! ఇంతటి కఠినమైన నిజాలను ఎట్లా భరించాలి? అనుకోని మధుర సంఘటనలు ఇలా ఒకదాని వెంట నన్ను ముట్టడిస్తే నేనేం కావాలి? వాటిని నేను భరించగలనా? పాపం! శ్రీమహావిష్ణు పిచ్చి

◆◆◆

**వకుళ తేరుకుని లంగా చుట్టుకుని ఇంట్లోకి పారిపోయింది**

◆◆◆

**◆ ◆ ◆ అతడి మనసులో కోరికపుట్టి ఇరవై నాలుగు గంటలయింది. అది మామూలు కోరిక కాదు. ◆ ◆ ◆**

వాడిలా తనను తానే ప్రశ్నించుకున్నాడు. గంటసేపు నానాయాతనలుపడి మనసును కుదుటపర్చుకున్నాడు. కాని అప్పుడే మనసులోకి 'సాయంత్రం కలుస్తానన్న' వకుళ మాటలు ప్రవేశించాయి. మళ్ళీ ట్రాన్స్‌లోకి వెళ్ళిపోయాడు.

"హాయ్! మహావిష్ణు! ఏం చేస్తున్నారు?" అంటూ శ్రీ మహావిష్ణు గదిలోకి ప్రవేశించింది వకుళ. సినిమాల్లో చూపించే అప్సరసలా ధవళ వస్త్రాల్లో అపురూపంగా ఉంది.

శ్రీ మహావిష్ణు గబుక్కున తేరుకుని.

"రండి! రండి!" అంటూ ఆహ్వానించాడు.

"మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నానేమో!"

"లేదు! లేదు! అలాంటిదేమీ లేదు. మీరు రావడం వల్ల మాకు ఆనందమే తప్ప మరోటి లేదు!" అంటూ గబగబా గది సర్ది వకుళను కూర్చోబెట్టాడు శ్రీమహావిష్ణు.

"చెప్పండి! మీకు ఏం సహాయం చేయాలో! కాఫీ, టీ ఏదైనా పుచ్చుకుంటారా?" అతి వినయంగా అడిగాడు శ్రీమహావిష్ణు.

"ఏదైనా సరే! కాని మీకు ఇబ్బంది...."

"నో! నో! ఒక్క నిముషం ఆగండి" అంటూ మరో గదిలోకి పరుగెత్తాడు శ్రీమహావిష్ణు.

వకుళ గదంతా కలయజూసింది. చెప్పుకోతగ్గది ఏదీ కనిపించలేదు. మెల్లిగా లేచి మరో గదిలోకి తొంగి చూసింది. మహావిష్ణు స్టౌతో కుస్తీ పడుతున్నాడు.

"ఈరోజు కాలేజీకి ఎందుకు వెళ్ళలేదు" అడిగింది వకుళ. శ్రీమహావిష్ణు వెనక్కి తిరిగి చూశాడు. తనకు అతి సమీపంలో నిలబడి ఉంది వకుళ. ఒక్కసారి ఆమెను తాకితే... అనుకున్నాడు మనసులో. అయితే ఆ పని వకుళే చేసింది. చాలా చనువుగా శ్రీ మహావిష్ణు భుజం మీద చెయివేసింది. అతడి మోచేతికి ఆమె వక్షోజాలు మెత్తగా తగిలాయి. షాక్ తగిలినట్లుగా అదిరిపోయాడు శ్రీమహావిష్ణు. దానిని పైకి కనబడకుండా కప్పిపుచ్చుకుంటూ ఆ మాధుర్యాన్ని మరింత గ్రోలాలన్న ఉద్దేశంతో చేతిని కదిలించాడు. కాని వకుళ తానే ముందుకి వంగడంతో అతని భుజాలకు ఆమె వక్షోజాలు ఒరుసుకున్నాయి.

శ్రీ మహావిష్ణు కాస్త ధైర్యం చేశాడు. ముందుకు వంచిన ఆమె మొహాని రెండు చేతులతో అందుకొని ఆమె పెదవుల మీద ముద్దు పెట్టాడు.

"ఏయ్! ఏమిటా చిలిపి పనులు?" సుతిమెత్తగా కసిరింది వకుళ.

శ్రీమహావిష్ణు జవాబు చెప్పకుండా మరింత చొరవగా వకుళ నడుము పట్టుకుని తనకేసి హత్తుకున్నాడు. మరింత గాఢంగా... వకుళ లేతతీగలా వణికింది. అదే మొదటి అనుభవం... శ్రీ మహావిష్ణు శరీరంలో మత్తు పూర్తిగా ఆవహించింది. వెనకా ముందూ ఆలోచించడంలేదు. వకుళ శరీరాన్ని తమకంతో అణువణువూ స్పృశించాడు. స్టౌమీద గిన్నెలో టీకోసం పెట్టిన నీళ్ళు మరిగి మరిగి అడుగంటి అదోరకమైన వాసనవేయడంతో వకుళ తేరుకుంది. గిన్నెవైపు చూపెట్టింది. సిగ్గుపడ్డాడు శ్రీమహావిష్ణు.

మళ్ళీ నీళ్ళు పోయబోతే వకుళ అడ్డుకుంది. ఆ సాయంత్రం వకుళ తన మొదటి అనుభవాన్ని శ్రీమహావిష్ణు ద్వారా చవిచూసింది. విప్పారిన తామరరేకులు వాడిపోయి వడలిపోయాయి. ముఖం మీది స్వేదబిందువులను తుడుచుకొని.

"ఇది ఎవరికీ చెప్పకూడదు!" అంది వకుళ.

"ఊహు" అంటూ తల అడ్డంగా ఊపాడు శ్రీ మహావిష్ణు. వకుళ వెళ్ళిపోయాక చాలాసేపు ఆలోచిస్తూ ఉండిపోయాడు శ్రీమహావిష్ణు. వకుళ ఎందుకలా ప్రవర్తించిందో! అతనికి సమాధానం మర్నాడు దొరికింది.

తెల్లవారేసరికి వూరంతా ఒకవార్త గుప్పుమని పాకిపోయింది. రమాకాంతరావు చిన్న కూతురు వకుళ ఆత్మహత్య చేసుకుందని. శ్రీమహావిష్ణు పిచ్చివాడైపోయాడు. వకుళ ఎందుకు ఆత్మహత్య చేసుకుందన్న విషయం ఎవ్వరికీ తెలియదు ఒక్క తల్లికి తప్ప.

ఆ సాయంత్రం వకుళ శ్రీ మహావిష్ణు గదిలోకి రావడం, అక్కడ వాళ్ళిద్దరూ శృంగార తరంగాలలో ఓలలాడడం కళ్ళారా చూసింది ఆమె. తమ కుటుంబానికి ఆ ఊర్లో వున్న పరువు కాస్తా పోయిందనుకుంది ఆమె. వకుళను చీవాట్లేసింది. కొట్టింది. నానా హింసలకు గురిచేసింది. ఆ బాధలన్నీ భరించలేక వకుళ అర్ధరాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని శాశ్వతంగా అందరికీ ప్రశ్నార్థకంగా మిగిలి చనిపోయింది.

కొన్నిరోజులపాటు తన మనసును డోలాయమానం చేసి ప్రశ్నార్థకంగా, అర్థంతరంగా వెళ్ళిపోయిన వకుళను అర్థం చేసుకోవడానికి శ్రీమహావిష్ణు ఇప్పుడు రోడ్లమీద వెదుకుతున్నాడు బట్టలు చింపుకొని. ●



## 'ఈసారి అలా జరగదు'

హెన్నా చిత్రం తరువాత 'రణధీర్‌కపూర్' మరో చిత్రాన్ని చెయ్యలేదు. ఇప్పుడు 'ఘుంగట్‌కే పథ్ ఖోల్' పేరుతో ఒక చిత్రాన్ని నిర్మించబోతున్నాడు. అందులో హీరో రిషికపూర్ నటిస్తున్నాడు. హీరోయిన్ ఎవరని అడిగితే "ఈసారి జాతీయ స్థాయిలో హీరోయిన్ వేట జరగదు. ఆ అనుభవం నన్ను నానా పాట్లు పెట్టింది" అని చెప్పాడు. ఒకవేళ తన కూతుర్నే హీరోయిన్‌గా పెట్టడు కదా!